# రాయలేలిన కోటలో

# పల్లవించిన తెలుగుదనం







చెక్క భజనలు... కోలాటాలు... డూడూ బసవన్నలు.. ఎద్దు పౌరుషాలు... అలరించే అన్నమయ్య సంకీర్తనలు... గుండెలదిరే తప్పెటగుళ్లు... ఆలోచింపచేసే నృత్యరూపకాలు.. తెలుగుదనానికి ప్రతీకగా నిలిచే ఈ కళారూపాలన్నీ బుధవారం రాయలేలిన చంద్రగిరి కోటలో సాక్షాత్కరించాయి. తానా ఉత్సవాల ప్రారంభ కార్యక్రమం అద్భుతమనిపించాయి.

ఉత్తర అమెరికా తెలుగుసంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 'తానా చైతన్య స్రవంతి- తెలుగు వైభవం ' ఉత్సవాలు చంద్రగిరి కోటలో బుధవారం ఉదయం వేడుకగా ప్రారంభమయ్యాయి. మంత్రులు గల్లా అరుణకుమారి, కె.జానారెడ్డి, తానా అధ్యక్షుడు కోమటి జయరాం ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



2లో







మంత్రి-జానారెడ్డిని సన్మానిస్తున్న తానా అధ్యక్షుడు జయరాం తదితరులు – సంకీర్తన గ్రంథాల ఆవిష్కరణ

# అట్టహాసంగా తానా ఉత్సవాలు

## అలరించిన జానపద కళారూపాలు ● హాజరైన మంత్రులు అరుణ, జానా రెడ్డి

చంద్రగిరి, డిసెంబర్ 22(ఆన్‌లైన్): తెలుగు భాష, సంస్కృతి, సాంప్రదాయాలను, కనుమరుగవుతున్న జానపద కళారూపాలను పరిరక్షించడానికి తెలుగు అసోషియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా (తానా) చేస్తున్న కృషి అభినందనీయమని రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి జానారెడ్డి కొనియాడారు. రెండేళ్ళకోసారి తానా చైతన్య స్రవంతి నిర్వహించే ప్రాంతీయ ఉత్సవాల్లో భాగంగా బుధవారం చంద్రగిరి కోటలో ఈ ఉత్సవాలను మంత్రులు గల్లా అరుణకుమారి,జానారెడ్డి, తానా ప్రముఖులు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి జానారెడ్డి మాట్లాడుతూ వ్యాపారాలు, ఉద్యోగాల నిమిత్తం పాశ్చాత్యదేశాలకు వెళ్ళినా అక్కడ మన సంస్కృతిని ద్విగుణీకృతం చేయడంతో పాటు తాము పుట్టిన గడ్డపై కూడా కళలను, సాంప్రదాయాలను సజీవంగా ఉంచడానికి తానా సభ్యులు చేస్తున్న ప్రయత్నాలను రాష్ట్రప్రభుత్వం స్ఫూర్తిగా తీసుకొంటుందన్నారు.తెలుగు జాతి ప్రాచీనత్వాన్ని కాపాడటానికి ప్రభుత్వం అన్ని

మంత్రి గల్లా అరుణ కుమారి మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయలు నడయాడిన చంద్రగిరి కోటలో నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలు తానా సభ్యుల గుండెల్లో చెరగిపోని మధురానుభూతులను నింపుతాయన్నారు. నాడు శ్రీకృష్ణదేవరాయలు సంరక్షించి, పోషించి పెంపుచేసిన జానపద కళారూపాలను పరిరక్షించడానికి కృషి చేస్తున్న తానా సభ్యులు ఆయనకు నిజమైన వారసులన్నారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 15వ తేది నుంచి ఏప్రిల్ వరకు నిర్వహించనున్న వందేళ్ళ చిత్తూరు జిల్లా వేడుకలకు తానా సభ్యులు హాజరై తమ అతిధి మర్యాదలు స్వీకరించాలని మంత్రి గల్లా అరుణ రాష్ట్ర ప్రభుత్వం తరపున ఆహ్వానం పలికారు. తానా అధ్యక్షుడు జయరాం కోమటి మాట్లాడుతూ శ్రీకృష్ణదేవరాయులు పారిపాలించిన చంద్రగిరి కోటలో తానా కార్యక్రమాలు నిర్వహించడానికి సహాయసహకారాలు అందించిన మంత్రి గల్లా అరుణకు కృతజ్ఞతలు తెలిపారు.అంతకుముందు మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో పూజలు చేసి ర్యాలీగా చంద్రగిరి కోటకు

చిట్రాజు గోవిందరాజు రాసిన అన్నమయ్య బహుముఖ ప్రభవం అనే పుస్తకాలను మంత్రులు జానారెడ్డి,గల్లా అరుణకుమారి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఈ రెండు పుస్తకాల్లోని కొన్ని సంకీర్తనలను, పాటలను చదివి వినిపించారు.

### ప్రముఖులకు సన్మానం

తానా ఉత్సవాల సందర్భంగా హాజరైన మంత్రులను,అధికార,అనధికార ప్రముఖులను సంస్థ తరపున సన్మానించి మెమెంటోలతో సత్కరించారు. మంత్రి అరుణకుమారి సహకారంతో తానా ఉత్సవాలను చంద్రగిరి కోటలో జరిపించడం ఎంతో సంతోషదాయకమని సంస్థ అధ్యక్షుడు జయరాం తెలిపారు.తానా అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

### అలరించిన తప్పెటగుళ్ళు

తానా ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన తప్పెట గుళ్ళ ప్రదర్శన ఆహూతులను అలరించింది. శ్రీకాకుళం జిలా బావాజిపేటకు చెందిన 16మంది కళాకారులు

విధాలా కృషి చేస్తుందన్నారు. శ్రీకృష్ణదేవరాయలు పాలించిన చంద్రగిరి కోటలో తెలుగు భాష, సంస్కృతి పరిరక్షణ కోసం మరోసారి కంకణబద్ధులను చేసే ఇలాంటి ఉత్సవాలు జరగడం ఎంతో సంతోషంగా ఉందన్నారు.



చేరుకున్నారు.కలెక్టర్ శేషాద్రి,జడ్పీచైర్మన్ సుబ్రహ్మణ్యం రెడ్డి,వైస్ చైర్మన్ కుమార్‌రాజారెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు వెంకటరమణ, ఎస్వీ నాయుడు, సాయిసేవా ట్రస్ట్ అధ్యక్షురాలు సీకే లావణ్య,జడ్పీటీసీ సభ్యురాలు అమ్ములు, సర్పంచ్ మునిరామిరెడ్డి, ఆర్డీవో ప్రసాద్, తహసీల్దార్ మనోహర్,ఎంపీడీవో సుశీలాదేవి, ఎంఈవో వెంకటరత్నం,డ్వామా పీడీ చంద్రమౌళి, తానా కల్చరల్ చైర్మన్ విజయ అసూరి, తానా భవిష్యత్ అధ్యక్షుడు ప్రసాద్ తోటకూర, ప్రముఖులు అక్కినేని సుదర్శన్‌రావు, గంగాధర్, చిన్నా వాసుదేవరెడ్డి, సత్యవేమన, శోభారావు కోలా, రమేష్ రాజు తదితరులు పాల్గొన్నారు.

### రెండు పుస్తకాల ఆవిష్కరణ

తిరుపతికి చెందిన కవి డాక్టర్ మౌని రచించిన శ్రీనివాస సంకీర్తన తరంగిణి అనే పుస్తకాన్ని, ఆచార్య

తప్పెట్లతో గైనాజో.....లాలి అంటూ పలువురి నోట అహో అనిపించారు.పద్మశ్రీ శోభారాజ్ ఆలపించిన అన్నమయ్య సంకీర్తనలు కూడా అందరినీ ఆకట్టుకున్నాయి.



తానా ఉత్సవాలకు హాజరైన ప్రముఖులు